జగనన్న పైనే మా నమ్మకం

ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న జగనన్నే మా భవిష్యత్ అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పేద విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్న జగనన్నపైనే మా నమ్మకం అని ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు. ఉత్తమ వైద్యాన్ని పేదలకు అందిస్తున్న ఆయనకు రుణపడి ఉంటామని చెబుతున్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి నియోజకవర్గం అంతటా జనం నీరాజనాలు పలుకుతున్నారు.

- ముక్త కంఠంతో చెబుతున్న జనం
- నాయకులకు ఇంటింటా నీరాజనం

గాజువాక: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని 72వ వార్డులో గురువారం ఉత్సాహపూరితంగా నిర్వహించారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. ఆయా ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో గౌరీ శంకర్, డేవిడ్, అండిబోయిన అప్పారావు, వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: 65వ వార్డు కేవీఎల్ రావు నగర్‌లో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం వల్ల చేకూరుతున్న లబ్ధిని గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పులి పెంటయ్య, గృహసారథులు ఇమ్రాన్, రామకృష్ణ, సత్యం, తులసిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 86వ వార్డు కూర్మన్నపాలెంలోని పలు ప్రాంతాల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వెలుగుల పరశురాముడు, శ్రీనివాసపట్నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


72వ వార్డులో స్టిక్కర్ అందిస్తున్న వాసు

- 87వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ప్రతీ ఇంటిని సందర్శించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, కాండ్రేగుల అప్పలనాయుడు, కరణం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తిరుమలనగర్‌లో వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి, ఇంటి గోడలపై స్టిక్కర్లను అతికించారు. బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.
- 88వ వార్డు కాపుజగ్గరాజుపేట సచివాలయ పరిధిలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు నమ్మి శ్రీనివాస్ ప్రసాద్, మాడిన అప్పలరాజు, గుంట్ల లక్ష్మి, సంద్రాన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: 85వ వార్డు కొండయ్యవలసలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి, సీఎం జగన్ పాలనపై అభిప్రాయాలను సేకరించారు. పెదిరెడ్ల హరీష్, దాసరి సత్యవేణి, బళ్ల పైడిరాజు, పిల్లా సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

- పినమడక నిర్వాసిత కాలనీలో చేపట్టిన కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్లు కొయ్యా రాంబాబు, చట్టి గోవింద్, శివకుమారి, కల్యాణి, సునీత, వెంకటేష్ తదితరులు ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి గల వ్యత్యాసాలు వివరించారు.

అక్కిరెడ్డిపాలెం: 69వ వార్డు వెంకటేశ్వర కాలనీలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు, ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలపై మహిళల అభిప్రాయాలను తెలుసుకున్నారు. బీసీ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, పాతిన బాలు, విరోతి రాము తదితరులు పాల్గొన్నారు.


85వ వార్డు కొండయ్యవలసలో ఇంటి గోడపై స్టిక్కర్ అతికిస్తున్న ఇల్లపు ప్రసాద్


అక్కిరెడ్డిపాలెం: ఇంటికే పింఛన్ ఇస్తున్న దేవుడంటూ సీఎం జగన్ స్టిక్కర్‌కు నమస్కరిస్తున్న వృద్ధురాలు

- 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం, మిండి, గుడివాడ అప్పన్నకాలనీ, రాంనగర్‌లలో వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లారు. స్టిక్కర్లను అంటించారు. పలు చోట్ల వృద్ధులు సీఎం జగన్ స్టిక్కర్‌కు మొక్కుతూ ప్రతీ నెలా ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్న దేవుడంటూ కొనియాడుతున్నారు. కార్యక్రమంలో వరదాడ వెంకటరమణ, సంద్రాన నూకరాజు, అచ్యుతరావు, నేలపాటి సత్యవతి, నంబారు రాజు, బోనెల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాలని విన్నపం

గాజువాక: జీవీఎంసీ 75వ వార్డు పెదగంట్యాడ జంక్షన్‌లో హైమాస్ట్ విద్యుద్దీపాలకు సంబంధించిన స్తంభాలను పక్కకు జరపాలని కోరుతూ బాబూ జగ్జీవన్‌రాం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గాజువాక జోనల్ కమిషనర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఆ జంక్షన్‌లో జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయడానికి స్తంభాలు అడ్డుగా ఉన్నాయని, వాటిని పక్కకు జరిపించి విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి పనులకు సబ్‌ప్లాన్ నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ నాయకులు మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, ధర్మాల శ్రీనివాస్‌రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు తదితరులున్నారు.


జెడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రేషన్ పంపిణీ ఆకస్మిక తనిఖీ

పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డులో గల భానోజీతోట సచివాలయం పరిధిలోని ప్రభుత్వ రేషన్ పంపిణీ విధానాన్ని కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతీ నెలా పేదలకు అందిస్తున్న నిత్యావసర సరకుల పంపిణీ విధానం ప్రజా పంపిణీ విధానం సక్రమంగా ఉందా లేదా అని ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. రేషన్ సరకుల కోసం గతంలో ప్రజలు ఇబ్బంది పడేవారని, రేషన్ డిపోల వద్ద గంటల కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. కానీ ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజల వద్దకే ప్రజా పంపిణీ విధానాన్ని తీసుకువచ్చారని తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దింటి మంగునాయుడు, జానా సతీష్, ఆర్మీ సతీష్ పాల్గొన్నారు.


రేషన్ పంపిణీని తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహపాత్రుడు

క్యాంపస్ డ్రైవ్‌లో 25 మంది ఎంపిక


క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

అగనంపూడి: దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికై, ఉద్యోగాలు పొందినట్లు కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు తెలిపారు. ఎరోనా ఇంజినీరింగ్ సర్వే అండ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కళాశాలకు చెందిన మెకానికల్, సివిల్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, మూడు దశల్లో పరీక్షలు నిర్వహించి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచి ఆటో క్యాడ్, ఏఆర్‌సీ మ్యాప్ వర్క్‌లపై శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపాల్ కె.మధుసూదనరావు డీన్ బి.ప్రసాద్, మెకానికల్, సివిల్ విభాగాల అధిపతులు ఎస్.రాంబాబు, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కమ్యూనిస్టుల ప్రచార భేరి

గాజువాక: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహించనున్నట్టు సీపీఐ, సీపీఎం గాజువాక కార్యదర్శులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎం.రాంబాబు తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రచార భేరి పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బీజేపీని గద్దె దించుతాం నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గాజువాక జోన్‌లోని 20 వార్డుల్లో పాదయాత్ర, గ్రూప్ మీటింగులను నిర్వహిస్తామని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన హామీలను అమలు చేయాలన్న డిమాండ్లతో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26న గాజువాకలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఈ సభలో సీపీఎం, సీపీఐ అగ్ర నాయకులు బి.వి.రాఘవులు, నారాయణ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు శ్రీనివాసరాజు, గురప్ప, లక్ష్మణరావు, లోకేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

'పోవా' నూతన కార్యవర్గం ఎన్నిక

అక్కిరెడ్డిపాలెం: పంచవటి హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పోవా) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అక్కిరెడ్డిపాలెం వద్ద గల పంచవటి టౌన్ షిప్‌లోని పంచవటి కమ్యూనిటీ సెంటర్‌లో రిటర్నింగ్ అధికారి, అడ్వకేట్ ఎం.పి.మధు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా పి.చిన్నారావు, ఉపాధ్యక్షుడిగా సీడీఆర్. సింహాచలం పండా, కార్యదర్శిగా రామ్మోహన్ ఏడెమ్, సంయుక్త కార్యదర్శిగా కాండ్రేగుల శ్రీనివాసరావు, కోశాధికారిగా నీలమ్ మానస ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా చేబ్రోలు యజ్ఞనారాయణ (రెసిడెంట్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్), దాడి శ్రీనివాసరావు, ఉప్పు సత్యనారాయణ, వరహా సత్యనారాయణ రెడ్డి బోర, కొట్టా కృష్ణ కుమారిని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. రెండు సంవత్సరాల పాటు నూతన కార్యవర్గం పని చేస్తుందన్నారు.


అధ్యక్షుడు చిన్నారావు | కార్యదర్శి రామ్మోహన్ | కోశాధికారి మానస

అస్తవ్యస్తంగా డ్రైనేజీలు


రాంనగర్ చేపల మార్కెట్ ఎదురుగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ


అక్కిరెడ్డిపాలెంలో పంచవటి ఎదురుగా ఉన్న డ్రైనేజీ

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో పంచవటి ఎదురుగా గల భారీ మురుగు కాలువ అస్తవ్యస్తంగా ఉంది. ఎక్కడికక్కడ మురుగు పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. కాలువ పరిసరాల్లో ఉన్నవారు దోమలతో, దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ అభివృద్ధికి ఉన్న సమస్యను సామరస్యంగా పరిష్కరించి, అభివృద్ధి చేయాలని గ్రామ నాయకులు కోరుతున్నారు.

- రాంనగర్ సర్వీసు రోడ్డు పక్కన భారీ డ్రైనేజీతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. కాలువ పక్కనే చేపలు, మాంసం విక్రయిస్తుంటారు. ఆటోనగర్ సిగ్నల్ పాయింట్ వద్ద గల చేపల కంపెనీకు చెందిన మురుగు నీరు ఈ కాలవలో కలిసి ప్రవహించడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని వ్యాపారులు, కొనుగోలు దారులు అంటున్నారు. కాలువను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

క్లుప్తంగా

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన


రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సూర్యకుమారి

పెదగంట్యాడ: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ఆదేశించారు. వార్డు పరిధిలోని కేవీన్ పాలెం నుంచి పెదపాలెం వరకూ రూ.97లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేసి, రోడ్డు వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కార్యక్రమంలో ఈఈ ప్రసాద్‌బాబు, ఏఈ వెంకటలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గం

పెదగంట్యాడ: కేవీఎల్ రావు నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డీవీ రమణారెడ్డి ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికల్లో గౌరవాధ్యక్షునిగా శరత్, ఉపాధ్యక్షులుగా పులి పెంటయ్య, ఆర్ వరహాలరాజు, కార్యదర్శిగా ఎండీ నజీరుల్లా, సంయుక్త కార్యదర్శులుగా సంతోష్, వాసు, కోశాధికారిగా సుమిత్ కుమార్ ఓజా, కో–ఆర్డినేటర్‌గా విశ్వతేజ ఎన్నికైనట్లు తెలియజేశారు.

బూత్ కమిటీలతోనే పార్టీ బలోపేతం

గాజువాక: బూత్ కమిటీలు బలంగా ఉన్న పార్టీలే బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతాయని బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. 70వ వార్డు ఎల్వీనగర్‌లోని 101 బూత్‌లో నిర్వహించిన బూత్ స్వశక్తకరణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీసంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడిగా సంతోష్ కుమార్ వర్మ నియమితులయ్యారు. లక్ష్మి, ఉష, నాగేశ్వరరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ ఈఈ దృష్టికి విద్యుత్ సమస్యలు

అగనంపూడి: జీవీఎంసీ 79, 85 వార్డుల్లో విస్తరించి ఉన్న అగనంపూడిలోని ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ సామర్థ్యాన్ని ఐదు ఎంవీఏల స్థాయి నుంచి పది ఎంవీఏల స్థాయికి పెంచేందుకు కృషి చేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ (కశింకోట) ఈఈ రాజశేఖర్ తెలిపారని అగనంపూడికి చెందిన అఖిలపక్షాల నాయకులు తెలిపారు. ఈఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌ను వారు గురువారం కలిసి, ఘనంగా సత్కరించారు. అగనంపూడిలో పునరావాస కాలనీల పరిధి పెరుగుతున్నందున విద్యుత్ సమస్య తలెత్తుతోందని, నిర్వాసిత కాలనీల్లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. అఖిలపక్షాల నాయకులు నెల్లి శ్రీనివాసరావు, బొబ్బరి అర్జునరావు, బలిరెడ్డి సత్యనారాయణ, కిడిమి హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

సిరులతల్లికి సహస్ర తులసిపూజ


తులసీ దళాల నడుమ కనకమహాలక్ష్మి అమ్మవారు

డాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి గురువారం సహస్ర తులసిపూజ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యం

ఆటోలకు నంబర్ల కేటాయింపు

పెదగంట్యాడ: ప్రయాణికులకు భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చడంలో ఆటో యూనియన్లు సహకరించాలని న్యూపోర్టు ట్రాఫిక్ ఎస్ఐ పెద్దాడ రాజు, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ శ్రీనివాస్ కోరారు. గాజువాక, మల్కాపురం, పెదగంట్యాడ, దువ్వాడ, పరవాడ, అనకాపల్లి జోన్ల పరిధిలోని మొత్తం 86 ఆటో స్టాండ్లలోని ఆటోలకు పెదగంట్యాడలో గురువారం నంబర్లు కేటాయించారు. వాటిని ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ జోన్ల వారీగా నంబర్లను కేటాయించడం ద్వారా ప్రయాణికులకు మరింత భద్రత చేకూర్చామన్నారు. ప్రయాణికులు తమ వస్తువులను ఆటోల్లో మర్చిపోతే, వెంటనే వారికి వాటిని అందజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ మేరకు ఆటో డ్రైవర్లతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశామని, ప్రయాణికులు తమ వస్తువులు మర్చిపోతే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు గొలగాని నాయుడు, రెడ్డి శ్రీను, నాగు, అప్పారావు, నరేష్, శ్రీనివాస్, పాల అప్పలరెడ్డి, దుక్క అప్పలరెడ్డి, నాగరాజు, జగదీష్, ప్రసాద్ పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లకు స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐలు రాజు, శ్రీనివాస్

అబాకస్ పోటీల్లో ప్రతిభ


పతకాలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు

గాజువాక: స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో గురువారం నిర్వహించిన అబాకస్ పోటీల్లో ఆ పాఠశాల గాజువాక–1 క్యాంపస్ విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. విశాఖ, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, గాజువాక–1 క్యాంపస్‌ల విద్యార్థులకు అబాకస్, స్టోరీ పోటీలను నిర్వహించగా గాజువాక–1 విద్యార్థులు గణితంలో ప్రతిభ ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ తమ విద్యార్థులకు స్వర్ణ పతకాలను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల రీజనల్ ఇన్‌చార్జి రమణ, ప్రైమరీ ఇన్‌చార్జి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు రూ.5వేల కోట్ల సాయం చేయాలని వినతి

గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ప్రస్తుతానికి ముందుకు వెళ్లడంలేదని ప్రకటించిన నేపథ్యంలో పరిశ్రమకు తక్షణ సాయంగా రూ.5వేల కోట్లను మంజూరు చేయాలని ఏపీ కాంగ్రెస్ ఉక్కు పోరాట కమిటీ కన్వీనర్ జెర్రిపోతుల ముత్యాలు కోరారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తేకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి గల అంశాలను పరిశీలిస్తున్నామన్న మంత్రి ప్రకటన తమకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. అయితే, ఆ ప్రకటనకనుగుణంగా ఈ పరిశ్రమను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు, అవసరమైన ముడిసరకును కొనుగోలు చేసేందుకు తక్షణ సాయంగా నిధులను మంజూరు చేయాలని కోరారు. ఉక్కు ప్రైవేటీకరణ కోసం ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ అడ్వయిజరీ కమిటీలను, లీగల్ కమిటీలను రద్దు చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఐఎన్‌టీయూసీ నాయకుడు యరబాల భూలోక తదితరులున్నారు.


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ముత్యాలు తదితరులు

కలం స్నేహితుల కళా వేదిక సభ్యులకు సాహితీ పురస్కారాలు


దబ్బీరు శ్రీకాంత్


చంద్రశేఖరరావు

గాజువాక: గాజువాక కలం స్నేహితుల కళా వేదిక సభ్యులు డబ్బీరు శ్రీకాంత్, వాడాడ చంద్రశేఖరరావు తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక, ఎస్వీ ఫౌండేషన్‌ల సాహితీ పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ సాహిత్య సంబరాల్లో వారికి ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు నిర్వాహకుల నుంచి తమకు ఆహ్వానాలు అందినట్టు వారు పేర్కొన్నారు. తెలుగు బాషాభివృద్ధి, సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న వారికి, శతాధిక కవులకు అందజేస్తున్న పురస్కారాలకు తమ కలం స్నేహితుల కళా వేదిక సభ్యులు ఎంపిక కావడంపై ఆ సంస్థ ప్రతినిధులు బలివాడ సత్యారావు, డబ్బీరు గోవిందరావు, కరకవలస గౌరీ ప్రసాదరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

ఉక్కు ఉద్యమం మరింత ఉధృతం

కూర్మన్నపాలెం: కార్మికుల కష్టనష్టాలను పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీల యజమానులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో 791వ రోజు గురువారం, సంస్థకు చెందిన ఎఫ్ఎండీ, సీఎండీ, ప్లాంట్ డిజైన్, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్ విభాగాల కార్మికులు పాల్గొన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే కొనసాగించేలా ప్రజలను చైతన్యం చేసే విధంగా కార్మికులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు మంత్రి రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావు, ఆదినారాయణ, అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.


791వ రోజు ఉక్కు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

సెయిల్‌లో విలీనంతో లక్ష్యసాధన

ఉక్కునగరం: సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేయడం ద్వారా అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఆవిర్భవించడంతో పాటు కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ నిర్దేశించిన ఉక్కు ఉత్పత్తి లక్ష్య సాధనకు దోహదపడుతుందని ఉక్కు అధికారుల సంఘం (సీ) నాయకులు తెలిపారు. గురువారం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తేను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. విలీనం ద్వారా వేలాది ఉద్యోగాలు, రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. ఉక్కు ఉత్పత్తికి అవసరమైన వనరులను సెయిల్ ద్వారా ఇప్పించాలని కోరారు. గత మూడేళ్లుగా అధికారులకు పెండింగ్‌లో ఉన్న పదోన్నత్తులు కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి స్టీల్‌ప్లాంట్ సీఎండీతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని తెలిపినట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీ అధ్యక్షుడు కాటం చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.డి. ప్రసాద్, ఉపాధ్యక్షుడు చంద్ర వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తేకు వినతిపత్రం అందజేస్తున్న సీ నాయకులు

'అంబేడ్కర్ ఆలోచనలతో అనుసంధానం'

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేడ్కర్ చెర్ ఆధ్వర్యంలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వివిధ పోటీలు, ప్యానల్ డిస్కషన్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్రం సంచాలకుడు ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తెలిపారు. గురువారం ఈ మేరకు పోస్టర్‌ను తన కార్యాలయంలో ఆచార్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్ మాట్లాడుతూ యువతను అంబేడ్కర్ ఆలోచనలతో అనుసంధానం చేసేలా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్–ది వాయిస్ ఆఫ్ ది వాయిస్‌లెస్ అంశంపై చిత్రలేఖనం, సంక్షిప్త వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల నుంచి 100కుపైగా కళాశాలల నుంచి 1800 మందికిపైగా విద్యార్థులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఉదయం 10 గంటల నుంచి ఏయూ అంబేడ్కర్ చైర్ సమావేశ మందిరంలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఏయూ ఆర్ట్స్, సైన్స్, న్యాయ, ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఈ ఐదు రంగాలలో అంబేడ్కర్ చేసిన కృషిని తెలియజేసేలా ఇంటర్ డిసిప్లినరీ థాట్స్ అండ్ డాక్టర్ అంబేడ్కర్ అంశంపై ప్యానల్ డిస్కషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆచార్య కె.వెంకటరావు, ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.